తెలుగు దినపత్రిక
# సిద్దిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను
ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి
ఫోన్: 9866338848
www.siddipetpower.com

మంగళవారం 11-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 51 వెల : 06 రూ

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ
# రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది

- కాంగ్రెస్ పార్టీ దీ త్యాగాల చరిత్ర .
- అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేయడం, దోచుకోవడం, దాచుకోవడం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య.
- మైనపల్లి హనుమంతరావు.

సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట జిల్లా కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనపల్లి హనుమంతరావు హాజరయ్యారు స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలు లబ్ధి చేకూర్చే విధంగా కృషిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల





గెలుపు కోసం ఐకమత్యంతో కృషి చేయాలని మార్గదర్శనం చేశారు మైనపల్లి హనుమంతరావు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతి పార్టీలో అంతర్గతంగా విభేదాలు ఉంటాయని ఆ విభేదాలు లోలోపలే మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు పార్టీ సీనియర్ కార్యకర్తలకు అన్యాయం చేయాలని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జెండా మోసి అక్రమ కేసులకు గురి అయిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయొద్దని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే వేరే పార్టీలకు అనుబంధంగా వ్యవహరిస్తూ కోవర్టులుగా తయారైన వారికి గట్టిగా బుద్ధి చెప్తామన్నారు కాంగ్రెస్ పార్టీలో కులం మతం అనే సంబంధం లేకుండా అందర్నీ ఆదరిస్తుందని గౌరవిస్తుందని తెలిపారు. ఆ గౌరవ మర్యాదలు కాపాడుకోలేని నాయకులు ఎంతటి వారైనా సరే కోవర్టులుగా తేలితే మాత్రం వారి మత విశ్వాసాల ప్రకారమే ప్రమాణం చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తాను కూడా వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేశానని రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ ఎవరిని గుర్తించినా,సూచించినా తాను మద్దతుగా నిలబడి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

# తుది తీర్పు!

- ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు
- అమృతను ప్రేమించి పెళ్లిచేసుకున్న ప్రణయ్
- 2018లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతిరావు
- ఏ1గా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య
- ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు నేడు మరణశిక్ష విధించిన కోర్టు



అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని, ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. 2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు.కాగా.ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి.అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది. నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హొటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# విజయశాంతి నామినేషన్.

### హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్.
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి.
- సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు




తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ దక్కనున్నాయి.తమకు వచ్చే నాలుగు సీట్లలో పొత్తు ధర్మం ప్రకారం కాంగ్రెస్ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. తమకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని సీపీఐ కోరగా, కొత్తగూడెం మాత్రమే కేటాయించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు ఈ సీటును కేటాయించింది.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద మరో రెండు
# మృతదేహాల గుర్తింపు

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- నేటికి 17 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- నిన్న ఒక మృతదేహం వెలికితీత
- అదే ప్రాంతంలో మరో రెండు మృతదేహాలు




నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. నేటికి 17 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నిన్న తొలి మృతదేహాన్ని వెలికి తీసిన రెస్క్యూ టీమ్, నేడు మరో రెండు మృతదేహాలను గుర్తించింది. తొలి మృతదేహాన్ని టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది గా గుర్తించారు. అతడి మృతదేహం లభించిన చోటే, మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. ఈ రెండు మృతదేహాలను నేడు వెలికితీయనున్నారు. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తీసుకువచ్చిన తర్వాత సహాయకచర్యల్లో పురోగతి కనిపించింది. కేరళ పోలీస్ విభాగానికి చెందిన ఈ జాగిలాలు. మట్టిలో 15 అడుగుల కింద ఉన్న మృతదేహాల ఆనవాళ్లను కూడా పసిగట్టగలవు.

సిద్ధిపేట పవర్
11-03-2025

# ఘనంగా సాముహిక కుంకుమ పూజలు



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట పట్టణంలోని స్థానిక పారుపల్లి వీధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ యాబై ఐదవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినాన ఉదయం ప్రత్యేక పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.లక్ష్మీ హవనం తదుపరి శ్రీ భూ,నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



అంగరంగ వైభవంగా నిర్వహించారు.సాయంత్రం నిత్య హావనంతో పాటు సాముహిక కుంకుమ పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మెదక్ మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ,గంప మహేందర్,ఎన్ ఆర్ ఐ గాడిపల్లి రఘువర్దన్ రెడ్డిలు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సంధర్భంగా ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి.కార్యక్రమాల్లో సమితి గౌరవ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. మంగళవారం ఉదయం సుదర్శన నారసింహ హవనం,మహా పూర్నాహుతి,కలశ ప్రోక్షన,లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని సాయంత్రం శ్రీ భూ,నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు.

# ఆంజనేయస్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవం

## పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట పవర్ నంగునూరు మండలం మార్చ్11: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి మరియు నవగ్రహ శివ పంచాయతన,ధ్వజస్తంభ,శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహముల పునః ప్రతిష్ఠా






మహోత్సవ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యంత్ర ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, పూర్ణాహుతి, అపబృదం, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం,అన్నదానం చేస్తారు మొదలగు కార్యక్రమాలతో 3 రోజుల పాటు బ్రహ్మాండంగా పునః ప్రతిష్ట మహోత్సవం జరిగాయి. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ కలిసి మెలసి అంగరంగ వైభవంగా పునప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా పాడి పంటలు తో ఉండాలని కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు గోవిందరాం రవి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ గ్రామ పెద్దలు యాదగిరి రెడ్డి, భాస్కర్ రెడ్డి,రమేష్,రాజు యాదవ్,సాయి గౌడ్, రాకేష్ రెడ్డి,కిషన్ రెడ్డి, మల్లేష్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా స్థాయి కమిటీ నియామకం







సిద్ధిపేట పవర్ దినపత్రిక: వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి జిల్లా స్థాయి కమిటీ నియామకం నియమించినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రధాని నరేంద్ర మోడీ యొక్క డ్రీమ్ మిషన్ ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కమిటీలు వేస్తున్నదనీ పేర్కొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా నలగామ శ్రీనివాస్ (,గజ్వేల్), కో కన్వీనర్లు గా తోడుపునూరి వెంకటేశం (సిద్దిపేట), భూరెడ్డి విభిషన్ రెడ్డి (దుబ్బాక) లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పుస్తకాలను ప్రతిభ డిగ్రీ కళాశాల లైబ్రరీ కి అందజేసిన డా. శ్రీకాంత్

సిద్ధిపేట పవర్ దినపత్రిక: స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో సిద్దిపేటకు చెందిన డాక్టర్ శ్రీకాంత్ రచించిన రెండు పుస్తకాలు జువాలజీ ఈజీ మేడ్ అక్వాటిక్ బయాలజీ, జువాలజీ ఈజీ మేడ్ సెరికల్చర్ అనే రెండు పుస్తకాలను ప్రతిభ డిగ్రీ కళాశాల లైబ్రరీకి అందజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్ నంబర్ తో విడుదలైన ఈ రెండు పుస్తకాలు డిగ్రీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. డా.శ్రీకాంత్ ఈ రెండు పుస్తకాలలో అక్వాటిక్ బయాలజీ, సెరికల్చర్ అంశాలను చక్కగా వివరించారు.



విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని కోరారు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు ఉద్యోగాలు సాధించే దిశగా కష్టపడాలన్నారు. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పివి రావు శ్రీకాంత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు విజయ్.

# అదుపు తప్పి స్కూల్ బస్సు బోల్తా.

సిద్ధిపేట పవర్ దినపత్రిక: స్కూల్ బస్సు బోల్తా పడి నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలైన సంఘటన మండల పరిధిలోని కొండెంగలకుంట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేటకు చెందిన రావుస్ టెక్నో స్కూల్ బస్సు సిద్దిపేట నుంచి స్కూల్ పిల్లలను గ్రామాల వారీగా దింపుకుంటూ పోతుందన్నారు. సలంద్రి గ్రామం దాటుకొని కొండెంగలకుంట గ్రామ శివారులోకి బస్సు రాగానే అదుపుతప్పి రోడ్డు కింద పడిపోయిందన్నారు. అప్పటికీ ఆ బస్సులో నలుగురు విద్యార్థులు



మాత్రమే ఉన్నారన్నారు. వారికి స్వల్ప గాయాలయ్యాయనీ చికిత్స నిమిత్తం వారిని సిద్దిపేట తరలించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు అక్కడికి వచ్చి డ్రైవర్ ను ఎలా జరిగిందని ప్రశ్నించగా మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నాడో తెలియలేదన్నారు. అక్కడినుండి డ్రైవర్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సారూ మేము ఎన్ని రోజులు ప్రభుత్వ అభివృద్ధికి దూరంగా ఉండాలి

అభివృద్ధికి నోచుకోని గ్రామం రామ లక్ష్మణ పల్లి. కామారెడ్డి జిల్లాకు సరిగ్గా 30 కిలోమీటర్ల దూరంలో ఉంది ఆ ఊరు. ఆర్టీసీ బస్సు కూడా కరెక్ట్ టైం కు రాకపోవడం మరియు నీటి సమస్య విద్యుత్ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ రామ లక్ష్మణ పల్లె ఒక మార్మూల పల్లెటూరు మా గ్రామం ఎన్ని రోజులు ప్రభుత్వ అభివృద్ధికి దూరంగా ఉండాలి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ఎమ్మెల్యేలు వచ్చిన మమ్మల్ని గుర్తించరా అంటూ ఓ గ్రామ ప్రజల ఆవేదన, రోడ్లు లేవు, సీసీలు లేవు డ్రైనేజీలు కరువు అగ్గిపెట్టె, అవసరమైన రెండు కిలోమీటర్ల దూరం నడవాల్సిందే పట్టించుకోని అధికార యంత్రాంగం, గాంధారి మండల కేంద్రంలోని ఓ మారుమూల గ్రామం రామలక్ష్మణ పల్లి, ఆ ఊరికి ఎవరు పోరు. ఈ కాలంలో అలాంటి ఊరు ఉందా అని అందరూ ఆశ్చర్య పోవాల్సిందే, ఆ గ్రామం ఎక్కడో కాదు కామారెడ్డి జిల్లాకి సరిగ్గా 30




కిలోమీటర్ల దూరంలోనే ఉంది వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని ఓ చిన్న గ్రామమైన రామలక్ష్మణ పల్లి జిపి, పరిధిలోని అన్ని సమస్యలే ఉన్నాయి ఆ గ్రామంలో నీళ్ల ట్యాంకు ఉన్న ఒక్కరోజు కూడా తాగునీరు సరపర కాదు ఆ నీళ్ల కూడా ఒక్కొక్క ఇంటికి రెండు నుంచి నాలుగు బిందెలు నీళ్లు వస్తే అదృష్టమే ఈ విషయమై జిపి పై అధికారి లైన మండల ఎంపీడీవో, ఎంపీవో, దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన సమస్య తీరడం లేదంటున్నారు. గ్రామంలో బోరు బావులు లేక మిషన్ భగీరథ ద్వారా మాత్రమే నీరు సరఫరా అవుతుంది, అనుకున్న సమయంలో ఆ గ్రామ ప్రజల దురదృష్టము ఏదో కానీ



అది కూడా లేదు గత పోయిన [illegible] మట్టుకు సమస్య ఆ గ్రామ సర్పంచ్ తీర్చే ప్రయత్నం చేశారు. సర్పంచులు పదవి కాలం ముగిసిన నాటి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీకి సంబంధించిన ఏ ఒక్క అభివృద్ధి పనులు ఆ గ్రామానికి లేవు కనీసం తాగదామంటే బిందెడు నీరు లేదంటే నమ్ముతారా. ప్రతి యొక్క పనికి గాంధారి మండల కేంద్రానికి వెళ్లవలసి ఉంటుంది రామలక్ష్మణ పల్లి గ్రామం నుండి రోడ్డు గాందారికి లేక వెళ్లాలనుకునే చోధకులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్క పరిస్థితిలో రైతులు కాలినడకల వెళ్లాల్సి వస్తుంది ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి మాకు రోడ్డు వేయాలని వినతి పత్రాలు సమర్పించాము అని స్థానిక గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే స్పందించి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా అడుగులు వేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి ఆ గ్రామంలో పుట్టడమే మా దురదృష్టం అంటూ గ్రామ ప్రజలు బాధపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా ఎటుగా వెళ్లిన దుమ్ము దులికి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలైతేనేమి కాలినడకన వస్తున్న చోదకులు అసలే కనపడరు అంటే నమ్ముతారా కనుక గ్రామస్తుల విన్నపం ఏమిటంటే బి ఆర్ ఎస్ పార్టీ ఉన్నప్పుడు ఆ పార్టీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్. తన గ్రామం వరకే రోడ్డు వేసుకొని మా గ్రామాన్ని మర్చిపోయారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే మదన్మోహన్ స్పందించి నల్ల మడుగు, గ్రామం నుండి గాంధారి వరకు రోడ్డు వేయించాలని అలాగే రామలక్ష్మణ పల్లి, గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని వాడవాడకు సిసి రోడ్లు సాంక్షన్ చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వేడుకుంటున్నారు.